# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
జూన్ 20, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-









## గాంధీ సరోవర్‌కు గ్రీన్‌సిగ్నల్.. మూసీ పునరుజ్జీవనానికి ఊతం

- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు కేంద్రం నుంచి కీలక అనుమతి
- రక్షణ శాఖకు చెందిన 83 ఎకరాలకు పైగా భూముల బదిలీ
- గాంధీ సరోవర్ అభివృద్ధికి తొలగిన ప్రధాన అడ్డంకి
- బాపూఘాట్‌ను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యం
- 150 అడుగుల మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటుకు ప్రణాళిక
- నైట్ ఎకానమీ, సాంస్కృతిక కేంద్రంగా ప్రత్యేక అభివృద్ధి
- మూసీ కారిడార్ నిర్మాణానికి వేగం పెంచనున్న ప్రభుత్వం

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు కీలకమైన ముందడుగు పడింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డ్రీమ్ ప్రాజెక్టుగా భావిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా బాపూఘాట్ వద్ద

(మిగతా 2వ పేజీలో)

# ప్రభుత్వ విద్యతోనే సామాజిక మార్పు : సీఎం

**గురుకులాల నుంచి వంద మంది అంబేడ్కర్లు రావాలన్న ఆకాంక్ష.. వచ్చే ఏడాదికి 119 సమీకృత గురుకులాల ప్రారంభం**
**విద్యార్థుల భవిష్యత్తుకు భారీగా నిధులు కేటాయించిన ప్రభుత్వం.. క్రీడలు, నైపుణ్య విద్యకు కొత్త దిశగా యంగ్ ఇండియా**
**డ్రగ్స్‌రహిత తెలంగాణ నిర్మాణానికి గవర్నర్ పిలుపు.. విద్యా సమాచారాన్ని వాట్సాప్‌లో అందించే కొత్త సేవలు**



హైదరాబాద్: ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు కేవలం ఉద్యోగాలు సాధించే స్థాయికే పరిమితం కాకుండా దేశాన్ని నడిపించే నాయకులుగా ఎదగాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ విద్యాసంస్థల నుంచి భవిష్యత్తులో వంద మంది అంబేడ్కర్లు తయారై దేశానికి మార్గదర్శకులుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యార్థులే ప్రధాన భాగస్వాములని పేర్కొంటూ వారు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో

(మిగతా 2వ పేజీలో)



## రైతు డిక్లరేషన్‌కు ప్రభుత్వం తూట్లు పొడిచింది

- పంటల కొనుగోళ్లలో రాష్ట్రం చేతులెత్తేసిందన్న హరీశ్
- కేంద్రం చెప్పినంతే కొనుగోలు చేస్తామనడం రైతులకు అన్యాయం
- మొక్కజొన్న, జొన్న రైతుల భవిష్యత్తుపై ఆందోళన
- సన్న ధాన్యాల బోనస్ పరిధి కుదింపుపై ప్రశ్నలు
- రైతు బీమా అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శ
- వ్యవసాయానికే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్

సిద్దిపేట: పంటల కొనుగోళ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందని, ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వెనక్కి తగ్గుతోందని మాజీ మంత్రి, భారాస శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు ఆరోపించారు. రైతు సంక్షేమం పేరుతో గొప్ప ప్రకటనలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతుల ప్రయోజనాలను పక్కనబెడుతోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఘనంగా ప్రకటించిన రైతు డిక్లరేషన్‌ను ప్రభుత్వం స్వయంగా

(మిగతా 2వ పేజీలో)



## హైదరాబాద్ మల్టీప్లెక్స్‌ల్లో ఫుడ్ సేఫ్టీ దాడులు...

- ఫుడ్ సేఫ్టీ అధికారుల విస్తృత తనిఖీలు
- రెస్టారెంట్లతో పోలిస్తే సినిమా హాళ్లలో పరిస్థితి మెరుగ్గా ఉందని వెల్లడి
- కొన్నిచోట్ల గడువు ముగిసిన పదార్థాలు, నిల్వలో లోపాలు గుర్తింపు
- పెద్దఎత్తున పురుగులు, అపరిశుభ్రత వంటి సమస్యలు లేవన్న అధికారులు

## ఫిన్‌లాండ్‌లో తెలుగు విద్యార్థి అదృశ్యం.. కేంద్రానికి హైకోర్టు నోటీసులు

- ఫిన్‌లాండ్‌లో 45 రోజులుగా కనిపించని హైదరాబాద్ విద్యార్థి మణిదీప్ రెడ్డి
- కొడుకు ఆచూకీ కోసం హైకోర్టును ఆశ్రయించిన తల్లిదండ్రులు
- కేంద్ర ప్రభుత్వం, ఎంబసీ వివరణ ఇవ్వాలని హైకోర్టు నోటీసులు



## తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రక్షాళన జూన్ 25 నుంచి ఇంటింటి సర్వే

- తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సన్నాహాలు
- జూన్ 25 నుంచి ఇంటింటికి వచ్చి వివరాల సేకరణ
- సుమారు 25 ఏళ్ల తర్వాత జరుగుతున్న అతిపెద్ద కసరత్తు
- సన్నద్ధతపై అధికారులతో సీఈఓ సుదర్శన్ రెడ్డి సమీక్ష




తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రక్షాళనకు ఎన్నికల సంఘం సన్నద్ధమైంది. సుమారు 25 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహిస్తున్న 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) – 2026' కార్యక్రమాన్ని జూన్ 25 నుంచి చేపట్టనున్నారు. ఈ కార్యక్రమ సన్నద్ధతపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి గురువారం అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారులు (డీఈఓలు), ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్‌ఓలు), అదనపు సీఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డితో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, కచ్చితత్వంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు), ఏజెంట్లతో సమన్వయం చేసుకుంటూ, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ ప్రక్రియలో భాగంగా జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌ఓలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించి, వాటిని ధృవీకరిస్తారు. నకిలీ, మరణించిన మరియు చిరునామా మారిన ఓటర్లను జాబితా నుంచి తొలగించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 35,000 మందికి పైగా బీఎల్‌ఓలు, దాదాపు 26,000 మంది బూత్ లెవల్ ఏజెంట్లు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించనున్నారు. 2026 అక్టోబర్ 1వ తేదీని అర్హత తేదీగా ప్రామాణికంగా తీసుకుని తుది ఓటరు జాబితాను ప్రచురిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 3.39 కోట్ల మంది ఓటర్ల వివరాలను ఈ సర్వేలో సమగ్రంగా పరిశీలించనున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ ఓటు వివరాలను సరిచూసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.



## ఎల్‌ఓసీ వద్ద అరుదైన దృశ్యం.. కరచాలనం చేసుకున్న భారత్, పాక్ సైనికాధికారులు

- పొరపాటున నియంత్రణ రేఖ దాటిన పాకిస్థాన్ పౌరుడిని తిరిగి అప్పగించిన భారత సైన్యం
- జూన్ 12న కుప్వారా సెక్టార్‌లో అదుపులోకి తీసుకున్న భద్రతా బలగాలు
- విచారణలో ఉగ్ర సంబంధాలు లేవని తేలడంతో మానవతా దృక్పథంతో నిర్ణయం
- అప్పగింత సమయంలో భారత్, పాక్ సైనికాధికారులు కరచాలనం చేసుకోవడం విశేషం
- పౌరుడిని గౌరవంగా చూసుకున్నామని భారత సైన్యంలోని చినార్ కార్ప్స్ ప్రకటన

## తెలంగాణపై పవన్ కల్యాణ్ ఫోకస్.. మణికొండలో జనసేన కొత్త ఆఫీస్

- హైదరాబాద్‌లో జనసేన తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ప్రారంభం
- పార్టీ అధినేత పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- జీహెచ్‌ఎంసీ ఎన్నికలే లక్ష్యంగా పార్టీ బలోపేతంపై జనసేన దృష్టి



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన అఖండ విజయం స్ఫూర్తితో జనసేన పార్టీ తెలంగాణలో తన కార్యకలాపాలను విస్తరించే దిశగా కీలక అడుగు వేసింది. పార్టీ అధినేత, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుక్రవారం హైదరాబాద్‌లోని మణికొండలో జనసేన తెలంగాణ రాష్ట్ర కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించారు. మణికొండలోని మల్కం చెరువు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ కార్యాలయంలో తొలుత సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పవన్ కల్యాణ్ పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యాలయంలోకి ప్రవేశించారు. అక్కడ ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి చిత్రపటానికి ఆయన పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలతో ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమానికి జనసేన శ్రేణులు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, తెలంగాణలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో అవసరమైతే ఒంటరిగానే బరిలోకి దిగుతామని పవన్ కల్యాణ్ ఇప్పటికే స్పష్టం చేశారు. పార్టీలోకి చేరికలను ప్రోత్సహించేందుకు వీలుగా త్వరలోనే ఒక ప్రత్యేక జాయినింగ్స్ కమిటీని కూడా నియమించనున్నారు.



## శంషాబాద్ జోనల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించిన బిఆర్ఎస్ నాయకులు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి

జూన్19 :- బడంగ్పేట్: మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 58, 59, 60 డివిజన్ల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ బడంగ్పేట్ సర్కిల్ బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం శంషాబాద్ జోనల్ కమిషనర్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రా రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ?ప్రధాన డిమాండ్లు: కాలనీలలో నిలిచిపోయిన సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ సమస్యల పరిష్కారం.సాయి నగర్ కాలనీ మరియు లెనిన్ నగర్ స్మశాన వాటికల తక్షణ అభివృద్ధి.రాబోయే ఆషాడ మాస బోనాల జాతర సందర్భంగా మూడు డివిజన్లలోని దేవాలయాల మరమ్మత్తులు, భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన.ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్, త్వరలోనే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ యంపిటిసి లు జటావత్ శీను నాయక్, దిండు భూపేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, మాదారి రమేష్ , ధనలక్ష్మి రాజకుమార్, జిల్లా విజయ్ కుమార్ కాంటెస్టెడ్ కార్పొరేటర్లు గోపి యాదవ్ , సిరూర్ బాల్ రాజ్ , బి ఆర్ ఎస్ సోషల్ మిడియా ఇంచార్జ్ సాంబశివ, కాంటెస్టెడ్ యంపిటిసి వెంకటేష్ కుర్మా పాల్గొన్నారు



## ఘనంగా రాహుల్ గాంధీ 56 జెన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్19 :రాహుల్ గాంధీ 56 జెన్మదిన సందర్బంగా ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 బాలాపూర్ చౌ రాస్తాలో టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జెన్మదిన వేడుకలు ఘనంగా జెరిగాయి ఈకార్యక్రమంలో తెలంగాణలిరాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీసామిడిచరణ్ రెడ్డిమాజీ కోఫ్షన్ సభ్యులు జెటవత్ రవినాయక్,కాంటెస్టెడ్ కార్పొరేటర్ నక్క బాలకృష్ణ ఎస్ సి సెల్ అధ్యక్షులు మాదరి శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గట్టు వీరయ్య ఆలేటి నని మండల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ వరి కుప్పల శివ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు టిట్ల కృష్ణ ,గండి వేముల కృష్ణ, కమోజీ తిరుపతయ్య సార్ల రవి మట్ట సత్యనారాయణ, గుడేటి నర్సింహా సార్ల జెగన్. వంశీ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ శ్రీ పెద్దిరాజు పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం పాల్గొన్న చలమల్ల కృష్ణారెడ్డి



వార్త మిర్రర్ సంస్థాన్ నారాయణపురం, ప్రతినిధి జూన్19 :-యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి శ్రీశ్రీశ్రీ పెద్దిరాజు పెద్దమ్మ తల్లి దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు నిర్వహించిన శ్రీశ్రీశ్రీ పెద్దిరాజు పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధి కోసం... కమిటీకి రూ. 1,00,116,ఒక లక్ష రూపాయలు,విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,భక్తులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## శ్రీశ్రీశ్రీ పెద్దిరాజు పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ---మాజీ ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి

వార్త మిర్రర్ సంస్థాన్ నారాయణపురం, ప్రతినిధి జూన్19 :- సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ పెద్దిరాజు పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాజీ ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి కళ్యాణ మహోత్సవానికి హాజరై శ్రీశ్రీశ్రీ పెద్దిరాజు పెద్దమ్మతల్లి దీవెనలను పొంది. అనంతరం అన్నప్రసాధన వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఉప్పరగొని యాదయ్య, మాజీ అధ్యక్షుడు నిమ్మల నాగేష్ ముదిరాజ్ సంఘం కమిటీ సభ్యులు,వార్డు సభ్యులు సూరపెల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్, బల్గూరి శివ, పట్నం బాలకృష్ణ గౌడ్, సింగం బిక్షపతి, కట్ల వనజ భాస్కరాచారి, నీళ్ల అనిత శంకర్ ముదిరాజ్, చింతల శైలజ సత్యనారాయణ ముదిరాజ్, చిలువేరు రమాదేవి శంకర్, సింగపంగా ప్రశాంతి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ రమేష్ బాబు, గునిగంటి రాజు గౌడ్, బద్దుల యాదగిరి యాదవ్,మారగోని శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, విలేకర్ సింగం కృష్ణ,రేవనపల్లి గోపాల్,వడపల్లి శివ ప్రసాద్, యువజన కాంగ్రెస్ నాయకులు బానోతు కిరణ్ నాయక్ , ముదిరాజ్ సంఘం కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

# సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### ....పేదలకు పండ్లు పంపిణీ చేసిన ఆదం సంతోష్ కుమార్





సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 19 : కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్‌లోని పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. తార్నాక చౌరస్తాలో టీపీసీసీ కార్యదర్శి జీడీ అమర్నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, సామాజిక న్యాయం, యువతకు ఉపాధి అవకాశాలు, రైతుల సంక్షేమం కోసం రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. దేశ ఐక్యత, లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన చేపడుతున్న కార్యక్రమాలు యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు దేశవ్యాప్తంగా పాదయాత్రలు, ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమైన నాయకుడిగా రాహుల్ గాంధీ ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. దేశ భవిష్యత్తు కోసం ఆయన అందిస్తున్న నాయకత్వం కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్సాహాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ సంపూర్ణ ఆరోగ్యంతో దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శిల్పా చారి, శశాంక్, మహేష్, ప్రమోద్, నరేష్, వెంకటేష్, రాజు, డేవిడ్, శ్రవణ్, భాస్కర్, సైదులు తదితరులతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ 56 వ జన్మదిన వేడుకలు

### - మనసురాబాద్ వృద్ధాశ్రమంలో అన్న ప్రసాద వితరణ



వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో:

కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో భారత జాతీయ కాంగ్రెస్ మహానాయకుడు రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, కృష్ణగోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో మన్‌సూరాబాద్ వృద్ధాశ్రమంలో మధ్యాహ్న భోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. సమితి యొక్క అన్ని అధికారులు పెద్దల పట్ల ప్రేమాభిమానాలతో వారికి స్వయంగా భోజనం వడ్డించి, అనంతరం వృద్ధాశ్రమంలోని పెద్దలతో కలిసి రాహుల్ గాంధీ జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.“మానవ సేవే మాధవ సేవ” అనే స్ఫూర్తితో కృష్ణగోపాల్ సేవా సమితి సమాజ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తోంది. ఈ కార్యక్రమంలోకృష్ణగోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షు లుడా. కపిల్ కుమార్ అగర్వాల్, సమితి అధికారులు పాల్గొన్నారు



# వృద్ధ మహిళకు అంతిమ సంస్కారాలు నిర్వహించిన- స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

మాచర్ల వార్త మిర్రర్ ప్రతినిధిమాచర్ల

పట్టణానికి చెందిన తడిపి వెంకటరమణ అనే 70 సంవత్సరాల వృద్ధమైన అనారోగ్యం కారణంగా మాచర్ల గవర్నమెంట్ హాస్పిటల్ లో మృతి చెందారు ఈ వృద్ధ మహిళకు గురువారం రాత్రి అంతిమ సంస్కారాలు నిర్వహించినట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. దాదాపు 40 సంవత్సరాల క్రితం మాచర్ల పట్టణంలో జీవనం సాగిస్తూ భర్తను, పిల్లలను వదిలేసి ఎక్కడికో దూరంగా వెళ్లిపోయింది. మరల ఇప్పుడు రెండు సంవత్సరాల క్రితం కూలి పని చేస్తూ ఇక్కడే జీవిస్తుంది నేడు వృద్ధాప్యం లో అనారోగ్యంతో ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందింది



# ముద్దగాని యాదయ్య గౌడ్ మృతదేహానికి ఘన నివాళులర్పించిన- సంస్థాన్ నాయకులు





వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

ఎల్ బి నగర్ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దగొని రామ్మోహన్ తండ్రి ముద్ద గోని యాదయ్య గౌడ్ మృతికి శ్రద్ధాంజలి ఘటించిన సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్, హయత్ నగర్ ఆర్యవైశ్య సంఘం నాయకులు, బిఆర్ఎస్ నాయకులు కొండూరు భాస్కర్ గుప్తా తదితరులు ముద్దగాని యాదయ్య గౌడ్ కు ఘన నివాళులు అర్పించారు



## రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 19 : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్లు, రబ్బర్లు, బిస్కెట్లు పంపిణీ చేయడంతో పాటు కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.పిల్లల్లో ఆనందాన్ని నింపడంతో పాటు విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమైన నాయకులు వారికి శుభాకాంక్షలు తెలియజేసి, విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రాంతీయ రవాణా సంస్థ సభ్యుడు సురేష్ లాల్ నేతికర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కిట్టు తార్నాకతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా రాహుల్ గాంధీ జన్మదినాన్ని నిర్వహించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 19

కాంగ్రెస్ అగ్రనేత, లోక్సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీ అధ్యక్షులు, మండల అధ్యక్షులు,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బోయ దేవేందర్,ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని లక్కారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ,ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. దేశ ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.దేశ భవిష్యత్తు మరింత బలంగా అభివృద్ధి దిశగా సాగాలంటే రాహుల్ గాంధీ వంటి నాయకత్వం అవసరమని అన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే దూరదృష్టి,ప్రజల పట్ల అంకితభావం కలిగిన నాయకుడు రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, సర్పంచులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.,.

## శాంతినగర్ లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.. ...ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ



సికింద్రాబాద్,వార్త మిర్రర్ జూన్ 19 : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని తార్నాక డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరుద్ ఆధ్వర్యంలో లాలాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా ఆయన జన్మదినాన్ని ఆర్భాటాలకు దూరంగా, సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఆనందదాయ కమని పేర్కొన్నారు. ఆసుపత్రిలోని సాధారణ వార్డులతో పాటు ప్రసూతి వార్డులో చికిత్స పొందుతున్న రోగులను, వారి సహాయకులను పలకరించి పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.రాహుల్ గాంధీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, దేశ ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న పోరాటం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు అనిల్ కుమార్ (కోటి), మాచర్ల అరవింద్, సంపత్, చైతన్య, మహమ్మద్ అజీమ్, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## సామూహిక అక్షరాభ్యాసం

వార్త మిర్రర్ రాయికల్ జూన్ 19 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం రోజున అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మూడు సంవత్సరాల పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల అంజయ్య, అంగన్వాడీ టీచర్లు మ్యాకల దివ్య, మ్యాకల అన్నపూర్ణ, ఆయాలు పోలు రాధ, మ్యాకల రాజేశ్వరి, తల్లులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి నాట్లు మొదలు కావొస్తున్న.. ఇంకా కొనుగోలు కాని ధాన్యం -- రైతుల ఆందోళన

### వెంటనే కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి-ఉడుత శ్రీశైలం యాదవ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పలు ప్రాంతాల్లో వరి నాట్లు ప్రారంభమైనప్పటికీ, గత సీజన్‌కు చెందిన ధాన్యం ఇంకా పూర్తిస్థాయిలో కొనుగోలు కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని, వెంటనే కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉడుత శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ, రైతులు ఎంతో శ్రమించి పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో జాప్యం జరగడం బాధాకరమని అన్నారు. ఇప్పటికే కొత్త సీజన్‌లో వరి నాట్లు ప్రారంభమైన నేపథ్యంలో, పాత ధాన్యం కొనుగోలు పూర్తికాకపోవడం రైతులకు ఆర్థిక భారం అవుతోందని పేర్కొన్నారు.అధికారులు వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాల్లో పెండింగ్‌లో ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని ఉడుత శ్రీశైలం యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు



## ఘనంగా భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ సంస్థాన్ నారాయణపురం, ప్రతినిధి జూన్19 :-సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో భావిభారత ప్రధాని 56వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,నారాయణపురం మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,వార్డు సభ్యులు సురపల్లి వెంకటేష్, బల్గురీ శివ సాగర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ రమేష్ బాబు, చిలుకూరి శ్రీనివాస్,గునిగంటి రాజు గౌడ్,మారగోని శంకర్ గౌడ్, సుర్వి శంకర్ గౌడ్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్,వలిగొండ మాధవులు,వడ్డేపల్లి శివప్రసాద్,యువజన కాంగ్రెస్ నాయకులు బానోతు కిరణ్ నాయక్, తదితరులు,పాల్గొన్నారు.



## వెంకులోని గుట్టలో అంగరంగ వైభవంగా మండల పూజ

కీసర, వార్త మిర్రర్, జూన్ 19: వెంకులోని గుట్ట హేమద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మండల పూజ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి హేమాద్రి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో, అంగరంగ వైభవంగా మండల పూజా మహోత్సవం కొనసాగింది. శ్రీ హేమాద్రీశుడి ప్రతిష్ఠ అనంతరం పూర్తి అయిన 41 రోజుల మండల మహోత్సవం సందర్భంగా వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా అభిషేకం, వేద పారాయణం, హోమాలు, పూర్ణాహుతి, నివేదన, విశేష అలంకార దర్శనం కార్యక్రమాలు నిర్వహించగా, సాయంత్రం వేళ భక్తులను ఆకట్టుకునే విధంగా విశేష పుష్పయాగం నిర్వహించారు. ఈ మహోత్సవంలో తిరుమల తిరుపతి దేవస్థానం పండితులు, దేవస్థానం చైర్మన్ కందాడి హన్మంత్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ దేవస్థాన నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## బి.యన్ రెడ్డి నగర్ ఏకో పార్కులో వినాయక పత్రి వనం, నక్షత్ర వనం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ తో కలిసి వినతి పత్రం సమర్పించిన జాగృతి అభ్యుదయ సంఘం ఛైర్మన్ భావన శ్రీనివాస్

ఎల్బీనగర్ 19 జూన్: వన మహోత్సవంలో భాగంగా రంగారెడ్డి జిల్లా గుర్రంగూడా 116 ఎకరాల అటవీ శాఖ భూమిలో 21 రకాల వినాయక పత్రివనం, 27 నక్షత్రాల వనం, మట్టి గణపతి విగ్రహాల తయారీ కేంద్రం ఏర్పాటు చేస్తూ హైదరాబాదు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.హిందూ భక్తులు ప్రతి ఏటా భక్తిశ్రద్ధలతో 9 రోజులు జరుపుకునే పెద్ద పండుగ వినాయక చవితి సందర్భంగా గణపతిని 21 రకాల ఔషధ గుణాలు ఉండే పత్రితో పూజ చేయడం సంప్రదాయం అని గుర్తు చేశారు. ఈ సంప్రదాయం వెనుక ఉన్న ఉద్దేశం కూడా సైన్స్ పరమైనదే ఆ 21 రకాల పత్రిలో ప్రస్తుతం షుమారు 10 రకాలు మాత్రమే హైదరాబాద్ భక్తులకు దొరుకుతున్నాయని,అంతే కాకుండా ప్రతి హిందువు పుట్టుకకు చెందిన 12 రాశులు, ఆ రాశులకు సంబంధించిన 27 జన్మ నక్షత్రాలు ఉంటాయని గుర్తు చేశారు. కావున ప్రజల ఆరోగ్యము, పర్యావరణ పరిరక్షణ, జల కాలుష్యంలతో ముడిపడి ఉన్న21 రకాల పత్రి చెట్లను గుర్రంగూడా అటవీ భూమిలో ప్రభుత్వం పెంచుతూ వినాయక పత్రిని, ఆయా నక్షత్రాల 27 రకాల ఔషధీయ మొక్కలను పెంచుతూ, మట్టి గణపతి విగ్రహాల తయారీ కేంద్రం కూడా ఏర్పాటు చేస్తూ హైదరాబాద్ మరియు పరిసర ప్రాంత వాసులకు అందుబాటులోకి తేవాలని కోరారు. ఆరోగ్యంతో కూడిన ఆహ్లాదానుభూతిని పంచే పచ్చని ప్రకృతిని మన తెలంగాణ ప్రజలకు అందించవలసిందిగా గుర్రంగూడాలో జరిగిన వన మహోత్సవం ప్రారంభోత్సవ




కార్యక్రమంలో మధుయాష్కీ గౌడ్ తో కలిసి వినతి పత్రం అందజేసినట్లు భావన శ్రీనివాస్ వెల్లడించారు.వినతి పత్రాలు సమర్పించిన వారిలో జాగృతి అభ్యుదయ సంఘం ఛైర్మన్ భావన శ్రీనివాస్ తో పాటు ప్రతి నిధులు శ్రీరంగనాథ్, ఈడిగ శ్రీరాములు గౌడ్, యాదా రామ లింగేశ్వరరావు, ఆనబత్తుల సత్యనారాయణ, ఇస్మాయిల్ గురూజీ, అఖిల్ భాస్కర్, గోపాల్ దాస్ రాము, మంగపతిరావు, కె.వి.రమణయ్య, బి.ఎన్ రెడ్డి డివిజన్ కాంగ్రెస్ నాయకులు పి.గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీడిపల్లిని చీకట్లకు బలి చేస్తున్న విద్యుత్ శాఖ నిర్లక్ష్యం!

కల్వకుర్తి, జూన్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి:-

జీడిపల్లి గ్రామంలో విద్యుత్ సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో చిన్న సమస్య కూడా పెద్ద ఇబ్బందిగా మారుతోందని వాపోతున్నారు.రోజుకు పలుమార్లు విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, రాత్రి వేళల్లో గంటల తరబడి కరెంటు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా రాత్రంతా విద్యుత్ సరఫరా నిలిచిపోవడం పరిపాటిగా మారిందని గ్రామస్తులు చెబుతున్నారు.సమస్యల పై విద్యుత్ శాఖ అధికారులను సంప్రదిస్తే ప్రకృతి వైపరీత్యాలను సాకుగా చూపుతూ బాధ్యత నుంచి తప్పించుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు, సిబ్బంది పట్టించుకోకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలను చీకట్లలో నెట్టేసి అధికారులు మౌనంగా ఉండడం తగదని వారు హెచ్చరిస్తున్నారు.




# రైతు డిక్లరేషన్ అమలు చేయాలి

### రైతులకు ఆర్థిక భద్రత కల్పించాలి. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..



వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి జూన్ 19

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి వరంగల్ లో ప్రకటించిన రైతు డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని రైతులకు ఆర్థిక భద్రత కల్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ డిమాండ్ చేశారు. పంటలకు శాస్త్రీయమైన మద్దతు ధరకు అన్ని రకాల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్ని రకాల వరి పంటలకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని తర్వాత సన్న రకాలకు మాత్రమే ఇస్తామన్న ప్రభుత్వం నిన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో కేవలం 7 రకాలైన బిపిటి 5204, ఆర్ఎన్ఆర్ 15048, హెచ్ఎంటి సోనా, జైశ్రీరామ్, కేఎన్ఎ 1638, డబ్ల్యూజిఎల్ 44, కేఎన్ఎం 7715, లాంటి సన్నాలకు మాత్రమే ఇస్తామని తీర్మానించడం రైతులను నట్టేట ముంచడమేనని విమర్శించారు. అధికారంలోకి రాగానే రైతులు తీసుకున్న వ్యవసాయ పంట రుణాలు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు చేయకుండా మేము రైతులకు ఇన్ని వేల కోట్లు అన్ని వేల కోట్లు ఇచ్చామని అవి రైతుల ఖాతాల్లో పడ్డాయో లేదో మాకు తెలియదు అంటూ సాక్షాత్తు ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలే రుణాల మాఫీ ఎగవేతకు నిదర్శనం అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి వ్యవసాయ ప్రణాళిక లేదని ఏ భూముల్లో ఏఏ పంటలు వేయాలో వ్యవసాయ అధికారులు రైతులకు ఇంతవరకు సమాచారం ఇవ్వలేదని ఏ భూములు ఏ పంటలకు అనుకూలంగా ఉంటాయో ఎరువులు ఎంత మోతాదులో వాడాలో తెలియజేసే హెల్త్ కార్డ్ భూసారా పరీక్షలు చేయవందల కోట్ల రూపాయలు కేంద్రం నుండి వస్తున్న ఇంతవరకు తెలంగాణలోని ఏ ఒక్క రైతు భూమిలో భూసార పరీక్షలు జరగలేదని అన్నారు. వ్యవసాయ కూలీలకు 12,000, భృతి, రైతు బీమ, నాణ్యమైన విత్తనాలు ఎరువులు సకాలంలో సబ్సిడీపై సరఫరా చేయడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కేంద్రం అమలు చేస్తున్న వి కే బి జి రామ్ జి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి పాత పేరునే పాత పద్ధతినే అమలు చేయాలని క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం అవినీతికి తావివ్వడం కోసమేనని ముందుగా వరంగల్ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ తెలంగాణలో ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసి తెలంగాణ రైతులను ఆదుకొని ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకోవాలని సూచించారు. రైతులు పండించిన పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం ఇకపై పాత విధానంలో కొనుగోలు చేయకుండా కేంద్రం నిర్దేశించిన కోటాకు లోబడి మాత్రమే కొనుగోలు చేస్తామని క్యాబినెట్ మీటింగ్ లో ప్రకటించడం ధాన్యం కొనుగోళ్ల నుంచి రాష్ట్ర ప్రభుత్వం వైదొలగడమేనని అన్నారు. రైతు భరోసా ఏటా ఎకరానికి పెట్టుబడి సహాయం కౌలు రైతులతో సహా 15000 ఇస్తామని మాట తప్పిందని ఇంతవరకు రైతులకు ఇవ్వాల్సిన ఆరు రైతు భరోసాలకుగాను రెండుసార్లు రెండు ఎకరాల లోపు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుందని ఈ నెల చివరలో ఇస్తామన్న రైతు భరోసాతో పాటు గతంలో రైతులకు బాకీ పడ్డ రైతు భరోసా నిధులు అన్ని కలిపి ఇచ్చి తెలంగాణ రైతంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు..

## జ్యేష్ట మాసం పంచమి సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు.

### అమ్మ వారికి ముడుపు సమర్పణ

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి జూన్ 19

జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో జ్యేష్ఠ మాసం, శుక్రవారం పంచమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, అమ్మ వారి ప్రసాదం, తాంబూలం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, మహిళా సభ్యులు వొడ్నాల లత, రేణుక, విద్య శ్రీ, లాస్య, దివ్య, పద్మ, అర్చకులు శ్రీహరితదితరులు పాల్గొన్నారు.






## ముందస్తు నిర్ధారణ పరీక్షలతోనే క్షయ నివారణ సాధ్యం

### జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 19ముందస్తు నిర్ధారణ పరీక్షలతోనే క్షయ నివారణ సాధ్యం అనిజిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ బస్తి దావఖాన సమీపంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున డిజిటల్ మొబైల్ ఎక్స్ రే మిషన్ తో క్షయ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు...ఈ సందర్భంగా నూతన ఎక్రే మిషన్ సాయంతో గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఎక్రే తీసి వెంటనే క్షయ నిర్ధారణ చేపడుతున్నామన్నారు.. దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే తేమడ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. సుమారు 100 మందికి పరీక్షలు చేశారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రవీందర్ , కౌన్సిలర్ పురె శ్రీధర్ ,వైద్యాధి కారి సతీష్ కుమార్ , బస్తి దావకాన వైద్యాధికారి డాక్టర్ సమీర్ , హెచ్ఈఓ సత్య నారా యణ, ఆరోగ్య పర్యవేక్షకులు మంకిడి శ్రీనివాస్, ఇల్లెందుల శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్,ఏఎన్ఎంలుసరిత,ఫాతిమా రేడియోగ్రాఫెర్స్ వికాస్ ఆశ కార్యకర్తలు తదితరులున్నారు..

## మోత్కూరు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా పైళ్ల నర్సిరెడ్డి నియామకం




వార్తా మిర్రర్ మోత్కూర్ జూన్ 19

మోత్కూరు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా పైళ్ల నర్సిరెడ్డి ని నియమిస్తూ తుంగతుర్తి ఎమ్మెల్యే శ్రీ మందుల సామెల్ నియామక ఉత్తర్వులు అందజేశారు. మోత్కూరు మండలంలోని పది గ్రామ పంచాయతీలలో గతంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ఎనిమిది మంది సర్పంచ్‌లు విజయం సాధించిన విషయం తెలిసిందే. మండలంలోని సర్పంచ్‌ల అభిప్రాయాలు, సూచనల మేరకు పైళ్ల నర్సిరెడ్డి ని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా నియమించినట్లు ఎమ్మెల్యే మందుల సామెల్ తెలిపారు.ఈ సందర్భంగా పైళ్ల నర్సిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మోత్కూరు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా నియమించిన ఎమ్మెల్యే మందుల సామెల్ కి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం సమన్వయంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల, జిల్లా స్థాయి కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు పాల్గొని పైళ్ల నర్సిరెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.



# గేమ్‌ఛేంజర్ వచ్చేది అప్పుడే?



రామ్‌చరణ్ ‘గేమ్‌ఛేంజర్’ విషయంలో కొత్త అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమా ఎప్పుడు విడుదల అవుతుందా? అని ఆశగా ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది నిజంగా చల్లని వార్తే. వచ్చే ఏడాది సమ్మర్‌లోపు ఈ చిత్రం షూటింగ్‌ను ముగించనున్నట్టు సమాచారం. దాదాపు 90శాతం ఇప్పటికే చిత్రీకరణ పూర్తయింది. ఇదిలావుంటే.. శంకర్ దర్శకత్వంలోనే కమల్‌హాసన్ నటిస్తున్న ‘భారతీయుడు 2’ కూడా పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉంది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్‌లో విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. దీన్నిబట్టి ఒక రెండునెలలు అటుఇటుగా రెండు సినిమాలూ విడుదలయ్యే అవకాశం ఉందని సినీవర్గాల సమాచారం. ఇక రామ్‌చరణ్ ‘గేమ్‌ఛేంజర్’ సినిమా విషయానికొస్తే, సమకాలీన రాజకీయాలను ప్రశ్నిస్తూ, వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూ శంకర్ తెరకెక్కిస్తున్న విప్లవాత్మక చిత్రంగా ‘గేమ్‌ఛేంజర్’ని చెప్పొచ్చు. ఇందులో రామ్‌చరణ్ తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. కైరా అద్వానీ, అంజలీ కథానాయికలు. ఇంకా శ్రీకాంత్, ఎస్.జె.సూర్య, సునీల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

## మహిషాసురుడి కథ

# కరావళి

కన్నడ హీరో ప్రజ్వల్ దేవరాజ్ నటించిన తాజా చిత్రం ‘కరావళి’. స్వీయ నిర్మాణ దర్శకత్వంలో గురుదత్త గనిన తెరకెక్కించారు. త్వరలో విడుదలకానుంది. సోమవారం ఫస్ట్‌లుక్ ప్రోమోను విడుదల చేశారు. ఓ వైపు గేదె ప్రసవం, మరోవైపు హీరో జననం..ఈ రెండింటికి ఏదో సంబంధం ఉన్నట్లు చూపించడం..చివరకు హీరో మహిషాసురుడిగా మారినట్లు చూపించడం ఉత్కంఠను పంచింది. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ ‘కరావళి అనే గ్రామంలో జరిగే కథ ఇది. మన భాష, సంస్కృతి మూలాల్లోంచి కథను తీసుకున్నాం. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతాయి. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తాం’ అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: అభిమన్యు సదానందన్, సంగీతం: సచిన్ బస్రూర్.



త్రిష అందంగా ఉంటుంది. తెరపై ఆమె యాటిడ్యూడ్ మళ్లీ మళ్లీ చూడాలనిపించేలా ఉంటుంది. ఆ నవ్వు విప్పారిన పొద్దుతిరుగుడుపువ్వులా ఉంటుంది. మొన్నామధ్య వచ్చిన మణిరత్నం ‘పొన్నియన్ సెల్వన్’లో చాలామంది హీరోయిన్లున్నా, అందంలో అందరికంటే ఒకమార్కు ఎక్కువ త్రిషకే పడిందని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. అందుకే.. నేటికీ పెద్దపెద్ద సినిమాలు ఈ అందాన్నే వరిస్తున్నాయి. ఇటీవలే తమిళ విజయ్‌కి జోడీగా ఆమె నటించిన ‘లియో’

# పద్దెనిమిదేళ్ల విరామం తర్వాత

సినిమా విడుదలై మంచి వసూళ్లే రాబట్టింది. త్వరలో మరో భారీ సినిమాలో నటించనుంది త్రిష. అది కూడా తెలుగు సినిమా. అందునా మెగాస్టార్ సినిమా. అవును.. చిరంజీవి హీరోగా మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ చిత్రం ‘విశ్వంభర’లో త్రిష ప్రధాన కథానాయికగా ఎంపికైంది. అనుష్క, నయనతార, ఐశ్వర్యరాయ్ ఇలా చాలామంది హీరోయిన్ల పేర్లు ఈ పాత్ర విషయంలో వినిపించాయి. చివరకు త్రిష ఖరారైంది. 18ఏళ్ల క్రితం చిరంజీవితో ‘స్టాలిన్’ సినిమాలో నటించింది త్రిష. మళ్లీ ఇన్నాళ్లకు మెగాస్టార్‌తో జతకట్టనుంది. మెగా అభిమానులకు ఇది నిజంగా శుభవార్తే.



# బాలీవుడ్‌లో సత్తా చూపిస్తా

అగ్ర కథానాయిక కీర్తి సురేష్ ఏ పాత్రలోనైనా చక్కగా ఒదిగిపోతుంది. వాణిజ్య చిత్రాలతో పాటు మహిళా ప్రధాన కథాంశాల్లో కూడా తనదైన నటనతో మెప్పిస్తుంది. ఈ ఏడాది విడుదలైన ‘దసరా’ చిత్రంలో వెన్నెలగా అద్భుతాభినయంతో మెప్పించింది. తాజాగా ఈ భామ బాలీవుడ్‌లో అరంగేట్రం చేస్తూ నటిస్తున్న వెబ్ సిరీస్ ‘అక్క’. పీరియాడిక్ థ్రిల్లర్ కథాంశంతో తెరకెక్కనున్న ఈ సిరీస్‌ను బాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్నది. ధర్మరాజ్ శెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సిరీస్‌లో రాధికా ఆప్టేతో కలిసి నటించనుంది కీర్తి సురేష్. త్వరలో సెట్స్‌పైకి వెళ్లనుంది. ప్రస్తుతం ఈ సిరీస్ తాలూకు రిహార్సల్స్ ముంబయిలో జరుగుతున్నాయి. సోమవారం ముంబయిలో అడుగుపెట్టిన కీర్తి సురేష్ తన తొలి బాలీవుడ్ వెబ్ సిరీస్ గురించి ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు చెప్పింది. బాలీవుడ్‌లో తన ప్రయాణం ఈ సిరీస్‌తో మొదలుకావడం ఆనందంగా ఉందని, తాను పోషించిన పాత్ర కూడా పూర్తి కొత్తదనంతో ఉంటుందని కీర్తి సురేష్ పేర్కొంది. నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. కీర్తి సురేష్ ప్రస్తుతం తమిళంలో సైరన్, రఘుతాథ, రివాల్వర్ రాణి, కన్నివేడి వంటి చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

## వైమానిక వీరుని కథ

వైమానిక వీరుల పరాక్రమాలను, విధి నిర్వహణలో వారు ఎదుర్కొన్న సవాళ్లను ఆవిష్కరిస్తూ తెరకెక్కిస్తున్న చిత్రం ‘ఆపరేషన్ వాలైంటైన్’. తెలుగు, హిందీ భాషల్లో రూపొందిస్తున్న ఈ చిత్రానికి శక్తిప్రతాప్ సింగ్ దర్శకుడు. మానుషి చిల్లార్ కథానాయిక. సందీప్ ముద్దా నిర్మాత. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 16న విడుదల చేయబోతున్నారు. త్వరలో టీజర్ రిలీజ్ కానుంది. దర్శకుడు మాట్లాడుతూ ‘ ఈ సినిమాలో వరుణ్‌తేజ్ ఎయిర్ పైలట్‌గా కనిపిస్తాడు. రాడార్ ఆఫీసర్ పాత్రలో కథానాయిక మానుషి చిల్లార్ నటిస్తున్నది. ఎయిర్‌ఫోర్స్ నేపథ్యంలో వస్తున్న తొలి తెలుగు చిత్రమిది. దేశం ఎదుర్కొన్న అతిపెద్ద వైమానిక దాడుల నేపథ్యంలో యదార్థ సంఘటనల స్ఫూర్తితో ఈ సినిమాను తెరకెక్కించాం. దేశభక్తి ప్రధానంగా ఆకట్టుకుంటుంది. ‘మేజర్’ వంటి విజయం తర్వాత సోనీ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం తప్పకుండా ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంటుందనే నమ్మకం ఉంది’ అని చిత్రబృందం పేర్కొంది.

